## విలేకరులు కావలెను

**నవ భారత్** జాతీయ తెలుగు దినపత్రిక గత 14 సం॥లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 15వ సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న, **నవ భారత్** జాతీయ తెలుగు దినపత్రికలో తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జిల్లా రిపోర్టర్లుగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కొత్త వారికి కూడా అవకాశం కల్పించబడును.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

జి. వెంకటేశ్వర్లు, నవ భారత్ కో-ఆర్డినేటర్ సెల్: 9849 128 915



NAVA BHARATH Telugu Daily

RNI No.APTEL/2009/28704

# నవభారత్

జాతీయ తెలుగు దినపత్రిక



Click Here E - PAPER



గురువారం 01-5 - 2025 | హైదరాబాద్ | అల్లంనేని శేషగిరిరావు | సంపుటి: 18 | సంచిక: 194 | పేజీలు : 12 | వెల : 4/-


# పదేళ్లు అధికారం మాదే

## సీఎం రేవంత్ రెడ్డి



**నవభారత్, హైదరాబాద్, ఏప్రిల్ 30:** పదేళ్లు అధికారంలో ఉండేది తామేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892వ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ సభకు సంపూర్ణంగా తాము సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన విమర్శలపై స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. "గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా" అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎన్ని బస్సులు కావాలంటే.. అన్ని బస్సులు ఇవ్వాలని చెప్పామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ సభలో ప్రభుత్వానికి ఏవైనా సూచనలు.. సలహాలు ఇస్తారని భావించామని.. కానీ అలా జరగలేదన్నారు సీఎం.

ప్రతిపక్ష అయిన కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదని.. ఆ పార్టీ నేతలకు ప్రజా సమస్యలు పట్టవా

మిగతా 2లో..

# పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిల సత్తా..

## టాప్ ర్యాంకులన్నీ వారివే!



**నవభారత్, హైదరాబాద్, ఏప్రిల్ 30:** తెలంగాణ పదో తరగతి ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి బుధవారం (ఏప్రిల్ 30) మధ్యాహ్నం 2.30 గంటలకు విడుదల చేశారు. మొత్తం 5,07,107 ముంది విద్యార్థులు హాజరుకాగా వీరిలో 4,96,374 విద్యార్థులు రెగ్యులర్, 10,733 మంది విద్యార్థులు ప్రైవేట్‌గా రాశారు. గతేడాది 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలు

మిగతా 2లో..

# కుల గణనకు మోదీ నిర్ణయం

## కేబినేట్ గ్రీన్ సిగ్నల్

**నవభారత్,న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.. దేశంలో కులగణన చేయాలని నిర్ణయించింది. జనభా గణనతో పాటే కులగణన చేయాలని మోదీ క్యాబినేట్ నిర్ణయించింది. కులగణన పారదర్శకంగా చేస్తామని వెల్లడించింది. నేడు మోడీ అధ్యక్షతన కేంద్ర క్యాబినేట్ భేటి జరిగింది. ఈ సమావేశంలో ఈ కుల గణన నిర్ణయం తీసుకున్నారు.. ఆ వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు..కాంగ్రెస్ పార్టీ కొన్ని రాష్ట్రాలలో కులగణన చేసిందని, అయితే పారదర్శకత లోపించిందని అన్నారు. తాము సర్వే రూపంలో కాకుండా, కులగణనను

మిగతా 2లో..



# రూ.500 నోటు రద్దు?

## ఇకపై ఏటీఎంలలో రూ.200, రూ100 నోట్లే..

## ఆర్బీఐ కీలక నిర్ణయం..!



**నవభారత్,న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** దేశంలోని 75 శాతం %ూువీ%లలో సెప్టెంబర్ 2025 నాటికి 100, 200 రూపాయల నోట్లను అప్‌లోడ్ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకులను ఆదేశించింది. %=దీ×% చేసిన ఈ సూచన తర్వాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. దీంతో రూ.500 రూపాయల నోటును కూడా రద్దు చేస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మరి ఈ అంశంపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం..బ్యాంకింగ్ నిపుణుడు, వాయిస్ ఆఫ్ బ్యాంకింగ్ వ్యవస్థాపకుడు అశ్వని రాణా ప్రకారం.. దేశంలోని ఏటీఎంలద్వారా ఉపసంహరించుకునే నగదులో రూ.100, రూ.200 నోట్లపై ఆధారపడటాన్ని పెంచాలని ఆర్‌బిఐ కోరుకుంటోంది. అలాగే, నగదు కోసం రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని అనుకుంటోంది.

మిగతా 2లో..

### కర్రెగుట్ట కొండను స్వాధీనం చేసుకున్న

# భద్రతా బలగాలు

## త్రివర్ణ పతాకం రెపరెపలు



మిగతా 2లో..

బిజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ ఏరివేత ఆపరేషన్‌లో బుధవారంనాడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న నక్సల్స్ అధీనంలోని కర్రెగుట్ట కొండను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ ప్రాంతాన్ని నక్సల్స్ నుంచి విముక్తి చేస్తూ... తమ విజయానికి చిహ్నంగా కొండ పైభాగంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఇందుకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను షేర్ చేశారు.



# పాక్.. గజ గజ..

## ఇస్లామాబాద్, లాహోర్‌లో నో-ఫ్లై జోన్ ప్రకటించిన పాక్

**నవభారత్,న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:**

న్యూఢిల్లీ: పహల్గాంలో ఉగ్రవాదులు నరమేథానికి పాల్పడి 26 మంది టూరిస్టులను కాల్చిచంపిన తర్వాత భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఏ క్షణంలోనైనా భారత్ సైనిక చర్యకు దిగవచ్చుంటూ పాక్ నేతలు బహిరంగంగా ప్రకటిస్తూనే, గట్టి గుణపాఠం చెబుతామనే రీతిలో మాట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా పాక్ ప్రభుత్వం ఇస్లామాబాద్, లాహోర్‌లో నో-ఫ్లై జోన్ ను ప్రకటించింది. మే 2వ తేదీ వరకూ ఇది అమలులో ఉంటుందంటూ 'నో టు ఎయిర్‌మన్' నోటీసు జారీ చేసింది. ఆ ప్రకారం నిర్దేశిత గగనతలంలోకి ఏ విమానం కూడా ప్రవేశించరాదు.


జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడికి గట్టి జవాబిస్తామంటూ భారత్ విస్పష్టంగా ప్రకటించడంతో ఇస్లామాబాద్, లాహోర్ ఎయిర్‌స్పేస్‌లో ఈ %చీూువీ% నోటీసును పాక్ జారీ చేసింది. రాబోయే 24 నుంచి 36 గంటల్లో మిలటరీ దాడులకు భారత్ వ్యూహరచన చేస్తున్నట్టు ఇంజెలిజెన్స్ సమాచారం తమ వద్ద ఉందని పాకిస్థాన్ సమాచార

మిగతా 2లో..

### గ్రూప్ 1 పరీక్షపై అప్పీల్ పిటిషన్

# హైకోర్టు విచారణ..

2లో..




### భూదాన్ భూముల వ్యవహారంలో కొనసాగుతున్న

# ఈడీ విచారణ..

**నవభారత్, హైదరాబాద్, ఏప్రిల్ 30:** భూదాన్ భూముల వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ కొనసాగుతోంది. ప్రముఖ వ్యాపారవేత్త రియాల్టర్ నుంచి 40 వింటేజ్ కార్లను (40 %జఱఅ్ఖస్త్రవ ఝఱతీం%) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే వ్యాపారవేత్త తల్లి తన వారసత్వ ఆస్తిగా పేర్కొంటూ భూదాన్ ల్యాండ్ దందా చేశారు. మునవార్ తల్లి తన వారసత్వ ల్యాండ్‌గా భూదాన్ భూములను చూపెట్టి వ్యాపారం చేశారు. నాగారంలో మునవార్

మిగతా 2లో..



2లో..

# డబుల్ డెక్కర్‌కు మెట్రో రెడ్‌సిగ్నల్..

## - భూసేకరణతో పాటు పెరగనున్న నిర్మాణ వ్యయం



2లో..

నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక

గురువారం 1 మే 2025

# గ్రూప్ 1 పరీక్షపై అప్పీల్ పిటిషన్ హైకోర్టు విచారణ..

**నవభారత్, హైదరాబాద్, ఏప్రిల్ 30:**
గ్రూప్ 1 పరీక్ష పై అప్పీల్ చేసిన పిటిషన్ పై బుధవారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీజీపీఎస్సీ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేసింది. గ్రూప్ 1 అభ్యర్థుల నియామకంపై సింగిల్ బెంచ్ ఇప్పటికే స్టే విధించింది. విచారణ పూర్తయ్యే వరకు నియామక పత్రాలు ఇవ్వొద్దని గతంలో సింగిల్ బెంచ్ టీజీపీఎస్సీకు ఆదేశించింది. దీంతో టీజీపీఎస్సీ పిటిషన్‌పై ఈ రోజు విచారణ జరిపిన హైకోర్టు.. సింగిల్ బెంచ్ మళ్ళీ విచారణ జరపాలని డివిజన్ బెంచ్ ఆదేశాలిచ్చింది. వేసవి సెలవులకు ముందే గ్రూప్ 1 వివాదంపై తుది ఆదేశాలు ఇవ్వాలని సింగిల్ బెంచ్‌కు హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది.

కాగా గ్రూప్-1 నియామకాలపై హైకోర్టులో టీజీపీఎస్సీ అప్పీల్ పిటీషన్ వేసింది. తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను నిలిపివేయాలని తన అప్పీల్ పిటిషన్లో కోరింది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో నియామక ప్రక్రియకు అంతరాయం నెలకున్న సంగతి తెలిసిందే..

%ూశ్రీంశీ =ఋం%: ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే నిజరూపదర్శనం..

ఫలితంగా గ్రూప్ 1 అభ్యర్థుల నియామకంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ స్టే విధించింది. విచారణ పూర్తయ్యే వరకు గ్రూప్ 1 నియామక పత్రాలు ఇవ్వొద్దని కోర్టు గతంలో ఆదేశించింది. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు కోర్టుకు విన్నవించారు.

దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీజే ధర్మాసనంలో టీజీపీఎస్సీ ఇప్పుడు అప్పీల్ పిటిషన్ దాఖలు చేసింది. సీజే ధర్మాసనంలో అప్పీలు దాఖలు చేసినట్లు టీజీపీఎస్సీ తరపు న్యాయవాది సింగిల్ బెంచ్‌కు విన్నవించడంతో ఇదే అంశంపై మంగళవారం జరగాల్సిన విచారణను జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బుధవారానికి వాయిదా వేశారు. ఈరోజు విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు వెలువరించింది.

# డబుల్ డెక్కర్‌కు మెట్రో రెడ్‌సిగ్నల్..

**నవభారత్, హైదరాబాద్, ఏప్రిల్ 30:**
మహారాష్ట్రలోని నాగ్‌పూర్ తరహాలో హైదరాబాద్‌లో నిర్మించాలని భావించిన డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ (రోడ్డు మార్గం, ఆపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రోకారిడార్) నిర్మాణం దాదాపు ఆగిపోయినట్లే. హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) తిరకాసు పెట్టడంతో ఈ ప్రాజెక్టు పక్కకు పోయింది. మెట్రోలైన్‌ను తాము సొంతంగా నిర్మించుకుంటామని స్పష్టం చేసింది. దీంతో హెచ్‌ఎండీఏ ఎలివేటెడ్ కారిడార్, మెట్రో కారిడార్లను ఎవరికి వారు నిర్మించుకోనున్నారు. వేర్వేరు ప్రాజెక్టుల వల్ల ఆ మార్గంలో భూ సేకరణ, సర్వీసు రోడ్డు విస్తరణ సమస్యలతో పాటు నిర్మాణ వ్యయం భారీగా పెరగనుంది.
నాలుగు నెలల క్రితం..

నార్త్ సిటీ మెట్రో నేపథ్యంలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విధితమే. కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చేందుకు ఇప్పటికే నిర్ణయించిన ఎలివేటెడ్ కారిడార్లను డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లుగా మార్చాలని సూచించడంతో ఆ మేరకు డిజైన్లను హెచ్‌ఎండీఏ రూపొందించింది. 18.100 కిలోమీటర్ల మేర శామీర్‌పేట మార్గంలో ఆరులైన్లలో ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో 12.1 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్, కండ్లకోయ మార్గం (5.320 కిలోమీటర్లు) ఎలివేటెడ్ కారిడార్‌లో సుమారు 4 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను నిర్మించాలని నిర్ణయించారు. ఎలివేటెడ్ కారిడార్లకు రూ.3,812 కోట్ల వరకు వ్యయం కానుండగా, డబుల్ డెక్కర్ నిర్మాణానికి మరో 40శాతం వ్యయమని అంచనా వేశారు.

డబుల్ డెక్కర్ నిర్మాణ ప్రతిపాదన ఇలా..
రోడ్డు మార్గం, ఆపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రో కారిడార్ నిర్మించేలా డబుల్ డెక్కర్ ప్రతిపాదనలు రూపొందించారు. రోడ్డు (పునాది) నుంచి పిల్లర్లను మెట్రోకు కనెక్ట్ చేసేలా హెచ్‌ఎండీఏ డిజైన్ చేసింది. ఆరు లేన్లతో ఫ్లైఓవర్‌ను హెచ్‌ఎండీఏ నిర్మించనుండగా, ఫ్లైఓవర్‌పై పిల్లర్‌ను కొంత మేరకు పెంచి దానిపై మెట్రో నిర్మాణం హెచ్‌ఎంఆర్‌ఎల్ చేపట్టాలని భావించారు. అయితే హెచ్‌ఎంఆర్‌ఎల్ అధికారులు ఇటీవల డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఆసక్తి చూపలేదు. తాము ప్రత్యేకంగా నిర్మించుకుంటామని ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు తెలిసింది. దీంతో పాత డిజైన్లలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి హెచ్‌ఎండీఏ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

భవిష్యత్‌లో ఇబ్బందులు
డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం నాగ్‌పూర్‌లో 5.6 కిలోమీటర్ల మేర నిర్మించింది. ఆసియాలో అతి పొడవైనదిగా నిలిచింది. పూణేలో కూడా 1.6 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దీనివల్ల భూసేకరణ, నిర్మాణ వ్యయం తగ్గుతాయని, స్థానికంగా ట్రాఫిక్ ఇబ్బందులు తీరుతాయని మహారాష్ట్ర సర్కార్ భావిస్తోంది. కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ ఇబ్బందులు తీరేందుకు, మెరుగైన ప్రజారవాణా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిర్ణయించిన డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి హెచ్‌ఎంఆర్‌ఎల్ అడ్డుకట్ట వేయడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఎలివేటెడ్ కారిడార్ 60 మీటర్లతో రానుండగా, ఆ పక్కన మెట్రో పిల్లర్లు రానున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో సర్వీసు రోడ్డు విస్తరణకు అడ్డంకులు ఏర్పడనున్నాయి. ప్రాజెక్టుల వ్యయం రెండింతలకు పైగా పెరగనుంది.

# భూదాన్ భూముల వ్యవహారంలో కొనసాగుతున్న ఈడి విచారణ..

రంగారెడ్డి జిల్లా: భూదాన్ భూముల వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) విచారణ కొనసాగుతోంది. ప్రముఖ వ్యాపారవేత రియాల్టర్ నుంచి 40 వింటేజ్ కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే వ్యాపారవేత్త తల్లి తన వారసత్వ ఆస్తిగా పేర్కొంటూ భూదాన్ ల్యాండ్ దందా చేశారు. మునవార్ తల్లి తన వారసత్వ ల్యాండ్‌గా భూదాన్ భూములను చూపెట్టి వ్యాపారం చేశారు. నాగారంలో మునవార్ వందల ఎకరాల భూములను కబ్జా చేశారు. మనోహర్‌తో పాటు ఈడీ అధికారులు ఆరు చోట్ల సోదాలు నిర్వహించారు. పెద్ద మొత్తంలో భూదాన్ భూముల పత్రాలతో పాటు కార్లు స్వాధీనం చేసుకున్నారు. మునవార్‌కు చెందిన ఫామ్ హౌస్‌లో 40కు పైగా వింటేజ్ కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ కార్ల విలువే కోట్ల రూపాయలలో ఉంటుందని ఈడీ అధికారులు తేల్చారు. మునవార్ నుంచి భూములు కొనుగోలు చేసిన వారికి ఈడీ అధికారులు నోటీసులు ఇవ్వనున్నారు.కాగా భూదాన్ ల్యాండ్ వ్యవహారంలో ఈడీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఇక మహేశ్వరం ల్యాండ్ విషయంలోనూ తనిఖీలు చేపట్టారు. పాతబస్తీలోని మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, అలాగే సర్ఫాన్, సుకుర్ ఇళ్లలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసాలు భూదాన్ ల్యాండ్‌ను అక్రమంగా లే అవుట్ చేసి అమ్మకం చేశారు. గతంలో ఇదే కేసులో ఐఏఎస్ అమయ్ కుమార్‌ను (%×ూూ ాటటఅఎవతీ-ూఋఎ ఖబఋఖతీ%) ఈడీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే.
రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాల భూదాన్ భూమి ఉంది. అయితే ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఇందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు సమాచారం. ఈ 50 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో.. వారు ఇందులో ప్లాట్లుగా విభజించి.. ప్రస్తుతం అమ్మకాలు చేపట్టారు. అయితే ఈ అంశం ప్రస్తుతం కోర్టులో పరిధిలో ఉంది. దీంతో దర్మాసనం ఆ భూములకు సంబంధించి లావాదేవీలపై స్టే విధించింది. అయితే ఈ అంశంలో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరిగిన తర్వాత ఆ రిపోర్టు ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

భూదాన్ ల్యాండ్ వ్యవహారంలోనే గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అమయ్ కుమార్‌కు ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చి పలుమార్లు విచారించారు. అంతే కాకుండా అప్పటి ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు ఇచ్చి విచారించారు. చాలా కాలం గ్యాప్ తర్వాత మళ్లీ భూదాన్ భూముల వ్యవహారంపై ఈడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే అందులో ఎవరెవరైతే ప్లాట్లు కొనుగోలు చేశారో వాటిని రియల్ ఎస్టేట్ కంపెనీలకు విక్రయించారో, భూదాన్ భూములను కొనుగోలు చేసి వేరేవారికి విక్రయించిన వారిపై కూడా ఈడీ అధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం పాతబస్తీలో సోదాలు జరుగుతున్నాయి. యాకత్‌పూర, సంతోష్‌నగర్ ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక కమిటీ సమావేశాలు నిర్వహించాలని కేబినెట్ కమిటీ ఆన్ పోలిటికల్ అఫైర్స్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఈ కమిటీ సమావేశమైంది. మరోవైపు 2019లో పుల్వామా దాడి అనంతరం ఈ కమిటీ సమావేశమైంది.

ఈ సందర్భంగా గతంలో పాకిస్థాన్‌కు ఇచ్చిన అత్యంత అనుకూల దేశ హోదాను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే బాలాకోట్‌లో ఉగ్రవాద మూకల స్థావరాలపై దాడి చేయాలని సైతం నిర్ణయం తీసుకొంది. దాదాపు ఆరేళ్ల తర్వాత మళ్లీ ఈ కేబినెట్ కమిటీ ఆన్ పోలిటికల్ అఫైర్స్ సమావేశం అయింది.ఈ సమావేశానికి ముందు భద్రత వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోనే అవకాశముందని తెలుస్తోంది. ఏప్రిల్ 22వ తేదీ ఈ ఉగ్రదాడి జరిగిన అనంతరం తొలిసారి ఈ కమిటీ సమావేశమై.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే.

పాక్‌తో జరిగిన సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అలాగే న్యూఢిల్లీలోని పాక్ రాయబారిని సైతం స్వదేశానికి వెళ్లాలంటూ సూచించింది. అందుకు వారికి గడువును సైతం విధించింది. అయితే తాజాగా జరుగుతోన్న ఆ సమావేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాకిస్థాన్‌ను అన్ని వైపుల నుంచి కట్టడి చేయడం ద్వారా ఏకాకిని చేసేందుకు ఎన్ని ప్రయాత్నాలు ఉన్నాయో వాటన్నింటిని అమలు చేయాలనే తలంపుతో మోదీ ప్రభుత్వం ఉన్నట్లు ఓ చర్చ అయితే సాగినట్లు తెలుస్తోంది. భారత సైన్యానికి ప్రధాని మోదీ ఇప్పటికే పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రెండు



సమావేశాల అనంతరం ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరగనుంది. ఈ సమావేశం సైతం ప్రధాని మోదీ అధ్యక్షతన జరగనుంది.
ఇప్పటికే జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ సైతం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. ఈ ఉగ్రదాడిని ఖండించింది. అంతేకాకుండా.. తమ రాష్ట్రానికి వచ్చిన అతిథులను క్షేమంగా తిరిగి పంపడడంలో తాను విఫలమయ్యానంటూ సీఎం ఓమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేసిన విషయం విధితమే. బాధిత కుటుంబాలకు క్షమాపణలు చెప్పడానికి తనకు మాటలు రావడం లేదని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఈ సమాశంలో నిర్ణయం తీసుకొన్నారు.

# పదేళ్లు అధికారం మాదే

అని సీఎం ప్రశ్నించారు. ప్రజాసమస్యలను పట్టించుకోకుండా.. ఫాంహౌస్‌లో ఉంటూ.. రాబోయే తరాలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని కేసీఆర్‌ను సీఎం ప్రశ్నించారు. వచ్చే పదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం అవుతారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను.. గత పదేళ్లు కోతుల గుంపునకు ఇచ్చినట్లైందంటూ సీఎం తీవ్ర విమర్శలు చేశారు. ఏ అంశంపై నైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న సీఎం రేవంత్.. కేసీఆర్ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. తమ నిర్ణయాల్లో ఏవైనా లోపాలుంటే చెప్పాలన్నారు. పదేళు మీరు దోచుకుని.. మమ్మల్ని తెలంగాణ ద్రోహులు అంటారా అంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యోగం ప్రజలు ఎందుకు పీకేశారో అర్థం కాలేదా అని అన్నారు. కేసీఆర్.. అధికారంలో ఉంటేనే పనిచేస్తారా.. అధికారంలో లేకపోతే గాలికొదిలేసి పోతారా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ తెచ్చిన ఏ పథకం ఆగిందో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం, రుణమాఫీ, ఉద్యోగాలపై చర్చిద్దామని.. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం సవాల్ చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కేసీఆర్‌కు కనిపించడం లేదా అని సీఎం ప్రశ్నించారు.

# రూ.500 నోటు రద్దు?


పెద్ద నోట్లపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రూ.2000 నోట్లను చెలామణి నుండి తొలగించింది. రూ.2000 నోటును చెలామణి నుండి తొలగించినట్లే, రూ.500 నోటును కూడా చెలామణి నుండి తొలగించబోతున్నారా? అంటే దీనికి రిజర్వ్ బ్యాంక్ మాత్రమే సమాధానం చెప్పగలదు. కానీ సూచనలు ఇలా ఉన్నాయి. అది ఇప్పుడే జరగవచ్చు లేదా జరగకపోవచ్చు కానీ రాబోయే సంవత్సరంలో జరిగితే అది పెద్ద విషయం కాదని రానా అంటున్నారు.

ఇండియాలో డిజిటల్ లావాదేవీలు వేగంగా పెరిగాయని, డిజిటల్ కరెన్సీ ఈ-రూపాయిని ప్రవేశపెట్టడానికి ఆర్‌బిఐ సన్నాహాలు చేస్తోందని రాణా అన్నారు. అటువంటి పరిస్థితిలో రిజర్వ్ బ్యాంక్ కూడా కరెన్సీ ముద్రణ ఖర్చును తగ్గించాలని కోరుకుంటుంది. నిజానికి, ప్రభుత్వం నోట్ల ముద్రణకు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందువల్ల, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్న నోట్లను %ూవీ%లలో ఎక్కువ చెలామణిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. రూ.2000 నోటు లానే రూ.500 నోటు సరఫరాను క్రమంగా ఆర్బీఐ తగ్గించాలని భావిస్తున్నట్లు నిపుణులు అభిప్రాయపడ్డారు. అందుకే దేశంలో చిన్న నోట్ల చెలామణిని పెంచవచ్చు. రాణా ప్రకారం.. రూ.500 నోట్లను నిల్వ చేసుకునే వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు.

# పాక్ గజగజ

శాఖ మంత్రి అతావుల్లాహ్ తరార్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం దాడిలో పాక్ ప్రమేయం ఉందంటూ న్యూఢిల్లీ కల్పిత, నిరాధార ఆరోపణలు చేస్తోందని, సైనిక దురాక్రమణ చర్యలకు పాల్పడేందుకే ఈ వాదనలు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో గుబులు మొదలైనట్టు తెలుస్తోంది.కాగా, పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ కఠిన చర్యలకు దిగడంతో పాకిస్థాన్ సైతం భారత్‌పై కఠిన చర్యలు ప్రకటించింది. ఇందులో భాగంగా భారతదేశ విమానాలకు తమ ఎయిర్‌స్పేర్‌ను మూసేస్తున్నట్టు ఇటీవల ప్రకటించింది.

## కర్రెగుట్ట కొండను స్వాధీనం చేసుకున్న
# భద్రతా బలగాలు



నక్సల్స్ ఏరివేతలో భాగంగా గతవారంలో ఈ అతిపెద్ద ఆపరేషన్‌ను బలగాలు చేపట్టాయి. బుధవారంతో యాంటీ నక్సల్స్ ఆపరేషన్ తొమ్మిదో రోజుకు చేరింది. ఎయిర్ డ్రాప్ ద్వారా కమాండోలు కొండపైకి చేరుకుని ఆపరేషన్ చేపట్టారు. వివిధ యూనిట్లకు చెందిన సుమారు 24,000 మంది భద్రతా సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, బస్తర్ ఫైటర్లు, స్పెషల్ టాస్క్ ఫోర్స్, రాష్ట్ర పోలీసు విభాగాలు, సీఆర్‌పీఎఫ్, ఎలైట్ కమండో బెటాటియన్స్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ (కోబ్రా) కమెండోలో ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 2,000 సాయుధ నక్సలైట్లు భద్రతా బలగాల ట్రాప్‌లో చిక్కినట్టు తెలుస్తోంది.కర్రెగుట్ట కొండ ఐదు వేల అడుగుల ఎత్తులో ఉండే పర్వత ప్రాంతం కావడంతో పాటు, ప్రస్తుతం ఆ కొండపై ఉష్ణోగత 40 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ ఉంది. నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

## పదో తరగతి ఫలితాల్లో
# అమ్మాయిల సత్తా..

రాశారు. తాజా ఫలితాల్లో 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రైవైటు కంటే ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ అధిక ఉత్తీర్ణత సాధించాయి.
4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా.. కేవలం 2 పాఠశాలల్లో సున్నా ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రైవేట్, రెగ్యులర్‌కు కలిపి మొత్తం పదో తరగతి ఫలితాల్లో 98.2 శాతం ఉత్తీర్ణత నమోదైంది. తాజా ఫలితాల్లో ఎప్పటి మాదిరిగానే బాలికలు సత్తా చాటారు. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా.. బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు కంటే బాలికలు దాదాపు 6.56 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు.
తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాలు
కాగా రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఏప్రిల్ 15వ తేదీ నాటికి జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తికాగా.. మార్కుల ఆల్‌లైన్ ప్రక్రియ కూడా విద్యాశాఖ వేగవంతంగానే పూర్తి చేసింది. ఈ ఏడాది నుంచి పదో తరగతిలో గ్రేడ్ విధానాన్ని తొలగించిన అధికారులు తాజా ఫలితాల్లో విద్యార్థులందరికీ సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు, ఒక్కో సబ్జెక్టుకు గ్రేడ్లు కూడా ఇచ్చారు. అంతేకాకుండా మార్కుల మెమోలపై పాస్, ఫెయిల్ అని కూడా మెమోలపై విద్యాశాఖ వెల్లడించింది.

# కుల గణనకు మోదీ నిర్ణయం

జనాభా గణనతో పాటు పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పారు.. దాంతో పాటే సిల్చార్-షిల్లాంగ్ కారిడార్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 166.8కి.మీ మేర రూ.22,864 కోట్లతో కారిడార్ నిర్మాణం, చెరుకు పంటకు కనీస మద్దతు ధర పెంచుతూ నిర్ణయం, క్వింటాకు రూ.355 ఎఫ్‌ఆర్‌పీ పెంపు, అసోం-మేఘాలయ మధ్య కొత్త హైవే నిర్మాణానికి సంబంధించి కూడా కేబినేట్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు.

## ఆపరేషన్ కగార్‌పై
# మంత్రి సీతక్క రియాక్షన్

వరంగల్, ఏప్రిల్ 29: మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై (%ూజూవతీఫఅశీఅ ఋుస్త్రుతీ%) మంత్రి సీతక్క (%వీఱఅఱర్‌వతీ ూవవ్త్రుఎస్త్రు%) స్పందించారు. మంగలవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ, చత్తీస్గఢ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు.

అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ బృందం కలిసింది.కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీవల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.



# సంపాదకీయం

## కశ్మీర్ విసురుతున్న సరికొత్త సవాళ్లు

పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి భారతదేశంలో భద్రతా వ్యవస్థపై చర్చను నడిపించగా, మోదీ ప్రభుత్వం ఈ ఘటనపై చేపట్టిన చర్యలు సమర్థవంతమైనవిగా కనిపించడం లేదు. ఈ దాడి జమ్ముకశ్మీర్‌లో సాంకేతిక మరియు రాజకీయ పరిణామాలపై కొత్త దిశలో చర్చకు దారితీసింది. రాజ్యాలు, ప్రభుత్వాలు అత్యంత బలంగా ఉన్నప్పుడు విముక్తి పోరాటాలైనా, విచ్ఛిన్నకర పోరాటాలైనా ఎంత సుదీర్ఘకాలం జరిగినా విజయవంతమయ్యే అవకాశాలు లేవని ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నుంచి ఎల్‌టీటీఈ వరకు అనేక సంస్థలు నిర్వహించిన సంఘర్షణలు రుజువు చేస్తున్నాయి. ప్రజాస్వామిక స్ఫూర్తితో పాటు ప్రజాచైతన్యం వెల్లువలా లేనంతవరకూ, శక్తియుక్తులపై సరైన అవగాహన లేనంతవరకూ నెత్తురు టేరులు పారడం తప్ప వేరే ప్రయోజనం ఉండదు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న సంస్థలకు ఎంత పొరుగు దేశం నుంచి మద్దతు అందుతున్నా మొత్తం భారతదేశ ప్రజల ఆకాంక్షలను అధిగమించి విజయం సాధించడం ఏనాడూ సాధ్యం కాదని ఇప్పటికే తేలిపోయింది. అయినా పహల్గామ్ ఘటనలో అమాయకులైన పర్యాటకుల్ని పొట్టనపెట్టుకోవడం ఉగ్రవాదులకే కాదు, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు కూడా స్వయంఘాతుక చర్యగా మారిందనడంలో సందేహం లేదు. 'సర్జికల్ దాడుల తర్వాత మోదీ ప్రభుత్వం సీమాంతర ఉగ్రవాదాన్ని దాదాపు అరికట్టింది..' అని హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించారు. ఈ ఏడాది ఏప్రిల్ 6%–%8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో విస్తృతంగా పర్యటించిన అమిత్ షా సరిహద్దుల్లో భద్రతా చర్యలను సమీక్షించారు. అన్ని భద్రతా ఏజెన్సీలు కలిసికట్టుగా సమన్వయంతో జమ్ము కశ్మీర్‌లో శాంతి భగ్నం కాకుండా చూడాలని కోరారు. వాస్తవాధీన రేఖ వద్ద అధునాతన ఎలెక్ట్రానిక్ నిఘా వ్యవస్థల్ని ప్రవేశపెట్టే విషయం కూడా ఆయన చర్చించారు. జమ్ముకశ్మీర్‌లో అమిత్ షా పర్యటించి వచ్చి రెండు వారాలు కాకముందే ఉగ్రవాదులు పహల్గామ్‌లో పెద్ద ఎత్తున పర్యాటకుల్ని కాల్చి చంపారు. 20 నిమిషాల పాటు పర్యాటకుల్ని కాల్చి చంపుతున్నప్పుడు రాష్ట్ర పోలీసుల కానీ, సీఆర్‌పీఎఫ్ కానీ ఒక్కరు కూడా దరిదాపుల్లో లేరు రా, సైన్యం, ఐబీ, బీఎస్‌ఎఫ్, పోలీసు లేదా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఏమి చేస్తున్నాయి? ఈ సంఘటన తర్వాత దేశ ప్రజల రక్తం మరిగిపోయినట్లు దేశ వ్యాప్తంగా వెల్లువలా వచ్చిన కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైంది. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ 11 సంవత్సరాల్లో అడపాదడపా ఉగ్రవాద ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని చర్యలు తీసుకున్నా ఉగ్రవాదుల నెట్‌వర్క్ విచ్ఛిన్నమైనట్లు దాఖలాలు కనపడడం లేదు. 2016లో యూరిలో 14 మంది, 2018లో కుల్గామ్, పుల్వామాలో 56 మందిని, 2023లో రియాసీలో 9 మందిని చంపడం పెద్ద ఘటనలు కాగా అయిదుగురి లోపు బలిగొన్న సంఘటనలు ఎన్నో. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 2024 జూన్ 9 నుంచి 2025 వరకు ఉగ్రవాదుల హింసాకాడకు 60 మందికి పైగా ప్రజలు బలయ్యారు. వీరిలో 33 మంది సైనికులు కూడా ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే పహల్గామ్‌లో ఇంత పెద్ద సంఖ్యలో పర్యాటకుల్ని మతం అడిగి చంపడం ఒక ఎత్తు. 2000 సంవత్సరంలో అమరనాథ్ వెళుతున్న 32 మంది యాత్రికుల్ని ఇదే పహల్గామ్‌లోని నున్వాన్ బేస్ క్యాంప్ వద్ద కాల్చి చంపారు. ఈ నేపథ్యంలో జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు జరగాల్సిన అమర్‌నాథ్ యాత్ర పరిస్థితిపై ఆందోళన నెలకొన్నది. పర్యాటకులపై దాడి చేసి స్థానిక ఆర్థిక వ్యవస్థల్ని భగ్నం చేయాలన్న ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో ఈ పహల్గామ్ దాడి జరిగినట్లు పాక్ సైనికాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ మాటల్ని బట్టి అర్థమవుతుంది. మరి మనకెందుకు ఉప్పందలేదు? సీమాంతర ఉగ్రవాదం కశ్మీర్‌లో ప్రజలను ఇంకెంతకాలం బలిగొంటుంది? నిజానికి ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం నుంచి వచ్చి, మొక్కవోని జాతీయవాద దృక్పథం ఉన్న నరేంద్రమోదీ వంటి బలమైన నాయకుడు గతంలో ఎప్పుడూ లేరని ఆయన అభిమానులు సందర్భం వచ్చినప్పుడల్లా చెప్పుతూ ఉంటారు. 'నా కవిత్వం యుద్ధ ప్రకటనతో సమానం. అది ఊకదంపుడు కాదు.

అది ఓడిపోయిన సైనికుడి హృదయ స్పందన కాదు, కాని విజయం సాధించాలనుకునే యోధుడి పట్టుదల' అని అటల్ బిహారీ వాజపేయి 2000 సంవత్సరంలో కార్గిల్‌లో పాక్ చొరబాటు తర్వాత ప్రకటించారు. ఆరు రోజుల్లో భారత సైన్యం సరిహద్దులు దాటి పాకిస్థాన్‌లో ప్రవేశించేందుకు వాజపేయి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుసుకుని అప్పటి అమెరికా అధ్యక్షుడు క్లింటన్ జోక్యం చేసుకోవడంతో పాక్ చొరబాటుదారులు వెనక్కు తగ్గారు. సంకీర్ణ ప్రభుత్వం నడిపిన వాజపేయి అంత సాహసానికి సిద్ధపడితే నరేంద్రమోదీ లాంటి నాయకుడు ఇంకెంత సాహసం ప్రదర్శించాలి? కాని పహల్గామ్ ఘటన తర్వాత జరిగిన భద్రతా వ్యవహారాల కేంద్ర కేబినెట్ తొలి సమావేశంలో ప్రకటించిన చర్యలు ఎంతో మృదువుగా ఉన్నాయి. 65 సంవత్సరాల సింధు జల ఒప్పందాన్ని రద్దుచేసినా భారతదేశం పాక్‌కు ఈ నదీజలాల్ని వెంటనే ఆపగలిగిన పరిస్థితి లేదు. సింధూ లోయ నదుల నీటి సంరక్షణ కోసం నిర్మాణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసేందుకైనా కొన్ని సంవత్సరాలు పడుతుంది. దౌత్య అధికారులను ఉపసంహరించుకోవడం, పాక్ పౌరులను వెంటనే వెళ్లిపొమ్మనడం పెద్ద చర్యలేమీ కాదు. అయినా పహల్గామ్ సంఘటన భారత రాజకీయాల తీరుతెన్నుల్ని మార్చే అవకాశం ఉన్నది. ఇక నుంచి ఏ బహిరంగ సభ జరిగినా అధికార పార్టీ నేతలు ఈ ఘటన గురించి ప్రస్తావించకమానరు. ఈ ఘటన తర్వాత హిందువులు ఏకం కావాల్సిన అవసరం కనపడుతోందని, ఏకమైతే మననెవరూ ఏమీ చేయలేరని ముంబైలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. బీజేపీ, సంఘ్ పరివార్ అనుబంధ సంస్థలు ఈ ఘటనను దేశ భక్తిపై భావోద్వేగాలను రగిల్చేందుకు తప్పక ఉపయోగించుకుంటాయి. ప్రజల ఓటింగ్ శైలిపై కూడా ఈ ఘటన ప్రభావం పడక తప్పదు. పహల్గామ్ నేపథ్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్‌తో సహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు మోదీ సర్కార్ ఏ చర్య తీసుకున్నా అండగా నిలుస్తామని చెప్పాయి.

ఇది మోదీ బాధ్యతను మరింత పెంచింది. మరోవైపు ఈ ఘటన తర్వాత ఇతర రాజకీయ అంశాల గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడడం కొంతకాలం వరకు అసందర్భంగా మారవచ్చు. 'ఉగ్రవాదులు కులం అడిగి కాదు, మతం అడిగి కాల్చేశారు. వెళ్లి మోదీకి చెప్పుకోమన్నారు' అన్న వ్యాఖ్యలు చాలా కాలం పాటు ప్రభావం చూపుతాయి. బిహార్‌లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ కులసమీకరణలకు భిన్నంగా మతం కీలక పాత్ర పోషించే, కనీస ప్రజా సమస్యలు కూడా పక్కతోవన పట్టే అవకాశాలు లేకపోలేదు. దేశ రాజకీయాల్లో ముస్లింల ప్రాతినిధ్యం మరింత తగ్గిపోయేందుకు ఇది ఆస్కారం కలిగిస్తుంది. ఇండియా కూటమి రానున్న రోజుల్లో తమ వ్యూహరచన విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సిన పరిస్థితులు కనపడుతున్నాయి. ఈ విషయం తెలిసినందువల్లే ఈ సంఘటన జరిగిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన విదేశీ పర్యటనను రద్దు చేసుకుని వచ్చి బిహార్‌లో బహిరంగ సభలో పాల్గొని ఇంగ్లీషులో హెచ్చరికలు చేశారు! అంటే పహల్గామ్‌పై అంతర్జాతీయ సమాజానికి ఒక సందేశం పంపడం కూడా ఆయన ఉద్దేశం. పహల్గామ్ నేరస్థుల్ని పాతిపెట్టేందుకు సమయం ఆసన్నమైందని, వారు ఊహించిన దానికంటే ఎక్కువ శిక్షపడుతుందని ఆయన అన్నారు. 'తాము తక్షణం బలమైన చర్యలు ప్రారంభిస్తాం' అని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా చెప్పారు. ఈ హెచ్చరికల అర్థం ఏమిటి? గాజాలోని హమాస్ స్థావరాలపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ లాగా మోదీ పాక్‌పై దాడులు చేయిస్తారా లేక కేవలం బిహార్, బెంగాల్‌లో ఎన్నికల ప్రయోజనాలు పొందేందుకే ఈ వాతావరణాన్ని ఉపయోగించుకుంటారా అన్నది వేచి చూడాల్సి ఉన్నది. ప్రజలు బహిరంగ సభల్లో ఇలాంటి హెచ్చరికలకు ఇప్పటికే అలవాటుపడ్డారు. పుల్వామా విషయంలో జరిగినట్లు కాకుండా మోదీ తన రాజకీయ ప్రయోజనాలు, మనుగడకు మించి చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా ప్రజల్లో మతం, జాతీయవాదం, దేశభక్తి కలిసిపోయి ప్రతిదానిపైనా ఉద్వేగపూరితంగా స్పందించే తత్వం పెరిగింది. అనేక ప్రాంతాల్లో ప్రజలు బయటకు వచ్చి పాక్ వ్యతిరేక నినాదాలు చేస్తున్నారు. వారిని శాంతింపచేయడం అంత సులభం కాదు. ప్రజల భావోద్వేగాలు నేతలకు అనుకూలంగా మారినప్పుడు ఆ అనుకూలతే ఒకోసారి సింహంపై స్వారీలాగా మారుతుంది. మరో వైపు కశ్మీర్ మరింత అంధకార బంధురమయ్యే పరిస్థితులు లేకపోలేదు. 'మేమిక్కడ జన్మించడమే మా దురదృష్టం' అని కశ్మీరీ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత అజుర్ దా శ్రీనగర్ నుంచి పంపిన వాట్సాప్ సందేశంలో చెప్పారు. ఇటీవలి కాలంలో పహల్గామ్ తదితర అందమైన ప్రాంతాల్లో హోటళ్ల నిర్మాణం ప్రారంభమైంది. బ్లూమ్స్ బరీ లాంటి సంస్థలు కశ్మీర్ ప్రకృతి సౌందర్యంపై, మారుతున్న ప్రజా జీవనంపై కాఫీ టేబుల్ బుక్స్‌ను ప్రచురించాయి. ఇప్పుడు మళ్లీ పర్యాటక స్థలాలనన్నీ మూసివేస్తున్నారు. కశ్మీర్‌కు మంచి రోజులు వచ్చాయి అని ప్రభుత్వం ఇప్పట్లో చెప్పుకునే పరిస్థితి కనపడడం లేదు. నిజానికి 31 సంవత్సరాల క్రితమే పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 1994 ఫిబ్రవరి 22న ఆక్రమిత కశ్మీర్ నుంచి పాక్ ఖాళీ చేయాలని, లేకపోతే తామే దాన్ని విముక్తం చేస్తామని పార్లమెంట్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అప్పుడు ప్రతిపక్ష నేతగా అటల్ బిహారీ వాజపేయి ఉన్నారు. ఈ తీర్మానాన్ని అమలు చేసేందుకు ఇప్పుడు సమయం ఆసన్నమవలేదా? గతంలో లాహోర్ వరకు మన సైన్యం వెళ్లినా అంతర్జాతీయ ఒత్తిడులకు లోనై వెనక్కి తగ్గాల్సి వచ్చింది. మోదీ వాటికి భిన్నంగా వ్యవహరిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# యాసంగి పంట వరిధాన్యం కొనుగోళ్లపై వేగవంతం చేయాలి

**: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**నవభారత్ సిద్దిపేట ఏప్రిల్ 30.**

బుధవారం, హైదరాబాద్ నుంచి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజా, సివిల్ సప్లై మేనేజర్ ప్రవీణ్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా సహకార అధికారి నాగమణితో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటివరకు కొనుగోలు చేసిన 8.8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో అలాగే అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోళు చేయడం ప్రభుత్వపు అత్యంత ప్రాధాన్యత అంశమన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీల్లేదన్నారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35% మాత్రమే బ్యాంకు హామీ అడిగామని, ఏ అంశంలో కూడా మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాల్లో అవసరమైతే ఇంటర్మీడియరీ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియరీ గోదాముల కేటాయింపును జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్లతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనల ప్రకారం నడుచుకునేలా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. ధాన్యం రవాణా కోసం ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ కు ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో ఎటువంటి కోతలు లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచులు సరిపడా ఉండాలని సూచించారు.




## నిరుపయోగంగా ఆర్.డ.బ్ల్యూ.ఎస్ ఒవర్ హెడ్ ట్యాంక్ -: నీళ్ళ కోసం అల్లాడుతున గిరిజనం

**( చింతూరు,నవభారత్,ఏప్రియల్ 30 )**


వి.ఆర్.పురం మండలం రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని తోటపల్లి రెవెన్యూ గ్రామమైన ( మొద్దులగూడెం ) గ్రామంలో లక్షలు వెచ్చించి,నిర్మించిన ఆర్.డ.బ్ల్యూ.ఎస్ రక్షిత తాగునీటి పథకం గత కొన్ని రోజులుగా నీరందించక, నిరుపయోగంగా మారింది. దీంతో గ్రామంలోని గిరిజనులు,వేసవి నేపద్యంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. నీటి పథకానికి మరమత్తులు చేసి, తాగునీటి సమస్య తీర్చాలని తాము ఎన్ని సార్లు సంభందిత అధికారులకు చెప్పినా, తమ గోడు పట్టించుకోవటం లేదని అక్కడి గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే, అదే నీటి పథకానికి గాను నీరు అందించేందుకు, గత ఏడాది జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.10 లక్షల రూపాయలు వెచ్చించి రిగ్గువేసి,మోటార్ బిగించి, పైపులైను వేసి మోటారు ఆన్ చేయకుండా అంతటితో వదిలేసి నిధులు కాజేశారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. సంభందిత నీటి పథకానికి బోర్ కొరకు రిగ్గు వేసేటప్పుడు,కనీసం జ్యులజిస్టుకు చూపించ కుండా హడావిడిగా రిగ్గు వేశారని గిరిజనులు అంటున్నారు. సంభందిత బోరు వేసిన చోట భూమిలో నీరు లేకపోవడంతోనే, తమ బండారం బయటపడుతుందనే నెపంతోనే, జల్ జీవన్ మిషన్ పథకంలో వేసిన కొత్త మోటార్ ను ప్రారంభించటం లేదేమోనని గిరిజనులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకాన్ని ఇన్నాళ్ళుగా ప్రారంభించాకపోవటం వెనక ఉన్న మతలబు ఏమిటో, విచారణ జరపాలని వి.ఆర్.పురం మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరి కుంజా.రమేష్ డిమాండ్ చేస్తున్నారు.





## మే డే ను జయప్రదం చేయండి తప్పెట్ల రాములు గౌడ్

**నవభారత్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 30**



మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి తప్పెట్ల రాములు గౌడ్ మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినం మే 1న మేడేను ఊరూరా వాడవాడలా అరుణ పతాకం ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని శ్రామికుల హక్కుల కోసం పరిరక్షణ కోసం పోరాడాలని రాములు గౌడ్ పిలుపునిచ్చారు 139 సంవత్సరముల క్రితం అమెరికాలో చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు జరిపిన పోరాటంలో రక్తతర్పణ చేసి అసువులు బాసిన అమరవీరుల త్యాగంతో ప్రపంచవ్యాప్తంగా మనదేశంలో కార్మికులు అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకున్నారు సమ సమాజ కోసం దీక్షబూనాలని తప్పెట్ల రాములు గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## తనుగుల సంపూర్ణ రామచంద్ర కుమార్తె వర్షిత రాకేష్ వివాహానికి హాజరైన బి.ఆర్.పి బుర్రి సాగర్ జీరో సెవెన్ శ్రీకాంత్

**నర్సంపేట నవభారత్ మే 1 కృష్ణ**

నాగులపల్లి నర్సంపేట్ జిల్లా వరంగల్ వి ఆర్ పి తనుగుల సంపూర్ణ రామచంద్ కుమార్తె వర్షిత రాకేష్ వివాహం బుధవారం రోజు స్వగృహం నాగులపల్లి లో జరిగింది వివాహానికి హాజరై నూతన వధూవరులు సుఖ సంతోషాలతో ఉండాలని బి.ఆర్.పి నాయకులు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రసన్న గొర్రె రాములు మారపల్లి రాజు తనుగుల గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి కార్యక్రమాల అమలులో జిల్లాను ప్రథమస్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలి

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఎసిఎల్బి) గరిమా అగ్రవాల్.**

**నవభారత్ సిద్దిపేట ఏప్రిల్ 30.**

జిల్లాను ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రగతి కార్యక్రమాల అమలులో ప్రథమస్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఎసిఎల్బి) గరిమా అగ్రవాల్ తెలిపారు. ఉల్లాస్ నవభారత్ సాక్షరతా కార్యక్రమం మరియు జిల్లా నీటి మరియు పారిశుధ్య మిషన్ ల విధివిధానాలపై బుధవారం ఐడి ఓసి లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఎసిఎల్బి) గరిమా అగ్రవాల్ దిశానిర్దేశం చేశారు. మొదటగా ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమం గురించి మాట్లాడుతూ.. పాఠశాలను విద్యను కోల్పోయిన ప్రతి ఒక్కరికి అవగాహన తో చదవడం, రాయడం, అంకెలు గుర్తించడం మరియు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం మొదలైన కనీస అక్షర జ్ఞానాన్ని అందించడమే ఉల్లాస్ ప్రధాన ఉద్దేశ్యమని, ఇందు కొరకు జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు కనీస విద్య అవసరమైన 5 మండలాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో కార్యక్రమాన్ని అమలు చేయడంతో పాటు విజయవంతం చేయాడానికి ప్రణాళిక ప్రకారం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని బడిబాటతో అనుసందానంగా నిర్వహించాలన్నారు. మొదటగా కనీస పాఠశాల విద్యను కోల్పోయిన 14 నుండి 15 సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి వారి వివరాలు స్వచ్ఛంద బోధకుల ద్వారా ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని, ఈ యాప్ ద్వారా ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్య, సంఖ్య పరిజ్ఞానం, కీలకమైన జీవన నైపుణ్యాలను నేర్చుకోవడానికి కావలసిన బోధన సామాగ్రిని అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం జిల్లా నీరు మరియు పారిశుధ్య మిషన్ (డి.డబ్ల్యు.ఎస్.ఎమ్) పై సమీక్షిస్తూ, జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నీరు, పారిశుద్ధ్యానికి సంబంధించిన సమావేశాలు జరగాలని, జిల్లాలో మరుగుదొడ్లు లేని గ్రామాలను గుర్తించి అక్కడ టాయిలెట్లను నిర్మించాలని, అనంతరం ఇందిరమ్మ ఇండ్లలో కూడా టాయిలెట్ల నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనసందోహం అధికంగా ఉండే ప్రధాన కూడళ్లు, ఆసుపత్రులు, బస్ స్టాప్ లను గుర్తించి అక్కడ కమ్యూనిటీ టాయిలెట్ లను నిర్మించేలా ప్రణాళికను సిద్ధం చేసుకోవడం తో పాటు ఆ దిశగా పరిపాలనా అనుమతులు పొంది వెంటనే పనులు గ్రౌండింగ్ జరిగేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్లు, వ్యర్థాల సేకరణ వాహనాలు, కంపోస్ట్ గుంతలు, జి.డబ్ల్యు.ఎమ్ వ్యవస్థలు, ఎఫ్ ఎస్ టి పి ఎస్, గోవర్ధన్ ప్లాంట్ మొదలైన పనులు సక్రమంగా జరగాలన్నారు. ప్రతి ఇన్స్టిట్యూషన్, గ్రామ పంచాయతీ భవనాలు, రైతువేదికలలో కమ్యూనిటి సోక్ పిట్ లను ఏర్పాటు చేయాలన్నారు. పొలాల్లో పంట కోత అనంతరం మిగిలిన వాటిని రైతులు కాల్చకుండా చూడాలని, ఇందు కొరకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని, ఇకపై జిల్లాలో ఎక్కడ కూడా పంట పొలాల్లో పంట కోత అనంతరం నిప్పుపెట్టి కాల్చకుండా చూడాలని, అవసరమైన ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ మిషన్ భగీరథ గిరిధర్,జెడ్పి సిఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకిదేవి,



నవభారత్

గురువారం 01 మే 2025

# నేడే మేడే.....మేడే వేడుకలకు సిద్ధమైన కార్మిక, కర్షకులు

## -: నేడు వాడ వాడలో ఎగురనున్న ఎర్రెర్రని జండాలు

**( ఎస్.కె.ఇబ్రహీం,నవభారత్, ప్రతి నిధి,చింతూరు )**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను నేడు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు,కర్షకులు పండుగ వేడుకలా జరుపుకొనున్నారు. అమర వీరుల స్థూపాల పై కార్మికుల చిహ్నం ఎర్ర జండాలను ఎగరవేయనున్నారు. మేడే వేడుకల కోసం పల్లేల నుండి పట్టణాల వరకు ప్రధాన కూడళ్ళలో ఉన్న అమర వీరుల స్థూపాలను కాశ్రేడ్లు ఎర్రెర్రని రంగులు హద్ది, తోరణాలతో అలంకరించి ముస్తాబు చేశారు. నేడు కార్మిక, కర్షకులు అన్నిచోట్ల మేడే వేడుకల్లో పాల్గొని, చికాగో అమర వీరులను స్మరించుకోనున్నారు. భవిషత్ ప్రజా పోరాటాలకు రూపకల్పన చేయనున్నారు.

**మేడే వేడుకలకు కు శతాబ్దాల ఘన చరిత్ర.........**

శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాట రూపంలో పురుడుపోసుకున్న, మేడే వేడుకలకు కు శతాబ్దాల ఘన చరిత్ర ఉంది. 1886 మే 4 న చికాగో నగరంలో శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, 8 గంటల పనిదినం కోసం కార్మిక,కర్షకులు సమ్మె చేపట్టారు. శాంతి యుతంగా ప్రారంభమైన సమ్మె చివరకు హింసకు దారి తీసింది. ఆందోళన కారులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు అమరులయ్యారు. అలా శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, ప్రపంచ కార్మి కులరా ఏకంకండి అనే నినాదంతో, చికాగో నగరంలో మొదలైన 8 గంటల పనిదినం పోరాటం క్రమేణ ప్రపంచ వ్యాప్తంగా పాకింది. 1904 లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు సభల్లో 8 గంటల పనిదినం కోసం మే 1 న కార్మిక,కర్షకులు పనులు నిలిపివేసి నిరసన ప్రదర్శనలు చేశారు. ఆ నిరసన ప్రదర్శనకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. అదే స్ఫూర్తితో మే 1 వ తేదీన ప్రతీ ఏడాది దేశ దేశాల్లో కార్మికులు పనులు ఆపి తమ సమస్యలపై పోరాటాలు చేశారు. దీంతో అప్పటి నుండి మేడే వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది.

**భారతదేశంలో 1923 నుండి మొదలైన మేడే వేడుకలు.......**




మనదేశంలో సరిగ్గా 102 ఏళ్ళ క్రితం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు ప్రారంభమయ్యాయి. లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందుస్తాన్ ఆధ్వర్యంలో, చెన్నై నగరంలో మొట్ట మొదటి సారిగా, సింగరవేలు చట్టి యార్ నాయకత్వంలో మే 1 న ఎర్ర జండా ఎగురవేసి,మేడే వేడుకలను నిర్వహించారు. ఇక అప్పటి నుండి మనదేశంలో కార్మిక,కర్షకులు మే 1 న ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలను ,ఒక పండుగ వేడుకలా నిర్వహిస్తు న్నారు. నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా,కార్మిక,కర్షక లోకానికి నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక చెప్తుంది మేడే శుభాకాం క్షలు. కార్మిక,కర్షకులను గౌరవిద్దాం.! కార్మిక,కర్షకుల చిహ్నం ఎర్ర జండాకు వందనాలు చెప్దాం..! మేడే వేడుకల్లో మనము భాగస్వాములమవుదాం...!జయహో మేడే...

# మేడే స్ఫూర్తితో భవిషత్ పోరాటాలకు సన్నద్ధమవుతాం

## -: సిపిఎం నేత పులి.సంతోష్ కుమార్

**( చింతూరు,నవభారత్,ఏప్రియల్ 30 )**



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో భవిషత్ పోరాటాలకు సన్నద్ధమవుతామని,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,ఆ పార్టీ వి.ఆర్.పురం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. మేడే ను పురస్కరించుకొని బుధవారం సంతోష్ కుమార్ నవభారత్ ప్రతినిధితో మాట్లాడారు. వి. ఆర్.పురం మండలంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామనారు. పోలవరం ప్రాజక్ట్ ముంపు ప్రాంతమైన వి.ఆర్.పురం మండలంలో రహదారులు, సాగునీరు,తాగునీరు ఇలా అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం,అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన స్పష్టం చేశారు.

# నూతన యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ గా బి. శ్రీనివాస్

**నవభారత్ సిద్దిపేట ఏప్రిల్ 30.**



బుదవారం నూతన యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ గా బి. శ్రీనివాస్ బాధ్యతలు తీసుకున్న అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలు వద్ద కొలువుల కేంద్రాలు, రాజీవ్ యువ వికాసం, మహిళా శక్తి, రైతు భరోసా, ఎస్ హెచ్ జి యూనియన్ బ్యాంకులలో ప్రజలకి ఏలాంటి ఇబ్బంది జరగకుండా చూసుకోవాలని తెలిపారు.ఇదివరకు అర్ ఎచ్ గా పని చేసిన వికాస్ ముంబాయి కి బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం హరిబాబు, యూనియన్ బ్యాంక్ డివై ఆర్ఎం రాఘువ, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబానికి కృష్ణార్జున ఫౌండేషన్ చేయుత



**( చింతూరు,నవభారత్,ఏప్రియల్ 30 )**

వి.ఆర్.పురం మండలంలోని చొక్కనపల్లి గ్రామానికి చెందిన తోడం.రాంబాబు అగ్ని బాధిత కుటుంబానికి, బుధవారం కూనవరం మండలం, కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడు కాకునూరు.కృష్ణార్జునరావు బియ్యం, దుప్పట్లు ఇతర నిత్యావసర సామాగ్రి వితరణగా అందించారు. ఇటీవల ప్రమాదవ శాస్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రాంబాబు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడు కృష్ణార్జునరావు చొక్కనపల్లి గ్రామంలోని బాధితుడి ఇంటికి వెళ్ళి,వితరణ అందించి,మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణార్జునరావు మాట్లాడారు. మనసున్న దాతలు మరింత మంది ముందుకు వచ్చి,బాధిత కుటుంబానికి తమవంతు ఆపన్న హస్తం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పులి.ధర్మరాజు, తోడం.బూబమ్మ, గ్రామ పెద్ద తోడం.రాజు, వార్డు సభ్యుడు గొంది.ధారయ్య, తోడం.అనీలు, తోడం మంగమ్మ, తోడం.సీతారామరాజు, నోముల.శ్రీనివాసరావు, బాగుల.శ్రీనివాసరావు,గొల్ల.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడు: హరీష్ రావు



**నవభారత్ సిద్దిపేట ఏప్రిల్ 30.**

కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లేకుండా సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడని మాజీ మంత్రి సిద్దిపేట నియోజకవర్గ శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం పొన్నాల వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వగురువు బసవేశ్వర 892 వ జయంతి వేడుకలలో డిఆర్ఓ, వీరశైవ, లింగాయత్ సంఘాలతో కలిసి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన గావించి అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆయన కాలంలోనే కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లేకుండా సమ సమాజం కోరకు సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. బసవేశ్వర జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వీరశైవ లింగాయత్ సమాజాన్ని స్థాపించిన మహత్మ బసవేశ్వరుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ నాగరాజమ్మ, లింగాయత్ సంఘాల జిల్లా అధ్యక్షులు, పట్టణ గౌరవాధ్యక్షులు, పట్టణాద్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.


# భూ భారతి చట్టం గూర్చి అవగాహన కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

**నవభారత్ సిద్దిపేట ఏప్రిల్ 30.**



బుదవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలకి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ....రైతులకి ఈ భూ భారతి చట్టం లో చక్కటి పరిష్కారం జరుగుతుందని, ఈ చట్టం పైన గ్రామాల్లో రైతులకు పూర్తి అవగాహన కల్పించాలనీ తెలిపారు.కొన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని వారికి ఇప్పుడు కబ్జా లు ఉన్న భూములు వారి పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆస్కారం ఈ చట్టం లో ఉందన్నారు.రెవెన్యూ వ్యవస్త కి బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పాలన 10 వేల పోస్టులు నియమిస్తుందని, ఆఫీస్ కి వచ్చిన రైతులకి ఓపికతో సమాధానం చెప్పాలన్నారు. ప్రజలకు అందరూ అధికారులు అందుబాటులో ఉంటున్నారు. ఇంక చిత్త శుద్ధి తో పనిచేయాలన్నారు.భూ భారతి చట్టం చేసేటప్పుడు మా కమిషన్ సలహాలు సూచనలు అడిగితే ప్రభుత్వం ఇచ్చిన భూములలో ఎస్సీ ఎస్టీ ప్రజలు చాలా మంది కబ్జా లో ఉన్నారు కానీ వారి పేరు మీద పట్టా లేక రైతు భరోసా పడక చాలా మంది నష్టపోతున్నారు అని వారికి పట్టాలు అందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ....రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒక సంవత్సరం పాటు భూ సమస్యలు, రైతులు పట్టెదార్లు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సల హాలు, సూచనలు స్వీకరించి 4 జనవరి 2025 గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. సాదా బైనమాకి సంబంధించి తెల్ల కాగితం మీద కొనుగోలు చేసిన 2014 అంటే రాష్ట్రం ఏర్పడే కంటే ముందు ఒకవేళ అప్పుడు తెల్ల కాగితం మీద కొనుగోలు చేసి ఉండి సన్న చిన్నకార రైతులు అక్టోబర్ 12 2020 నుంచి నవంబర్ 10 2020 మధ్యలో ఆర్జీ పెట్టుకొని గత 12 సంవత్సరాలు కాస్తు లో ఉన్నట్లయితే జిల్లా వ్యాప్తంగా సుమారు 44000అప్లికేషన్స్ మన దగ్గర ఉన్నాయని తప్పకుండా వాటి మీద కూడా అర్హులు అందరికీ కూడా ప్రాసెస్ చేసి వారందరికీ ఆ భూమి పైన హక్కులు కల్పియాలని కూడా ఈ భూభారతి చట్టం ఉంది.ఎస్సీ ఎస్టీ అసైన్డ్ భూమిపై హక్కులు కల్గిన వారు, మోకా మీద లేకుండా కొంత మంది అమ్ముకున్న వారి 1977 యాక్ట్ ప్రకారం అసైన్డ్ అమ్మడానికి వీలులేదు అని రెగ్యులరైజేషన్ చేసే ఆప్షన్ ఉంది. అనర్హులకు చేతికి వెళితే వారి నుండి ప్రభుత్వం భూమిని తీసుకుని అర్హులైన వారికి అందివ్వడం జరుగుతుంది.ప్రభుత్వ భూములు, ఎండోమెంట్, ఇతరత్రా భూములు ఎవరైనా కబ్జా చేసి ఉంటే వారికి నోటీస్ ఫీల్డ్ వెరిఫై చేసి నిజనిర్ధరణ జరిపి నిర్ణిత కాల వ్యవధిలో ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.వారసత్వ భూములు కుటుంబాలలో కలహాలు జరుగుతాయని అందరి వారసులను నోటిస్ ఇచ్చి పిలిపించి మ్యుటేషన్ పద్ధతిలో నెల రోజుల పరిష్కారం అవుతుంది.సర్వే నంబర్ రీ సర్వే చెయ్యడానికి సర్వే నంబర్లు ఉన్న భూ యజమానులు అందరిని పిలిపించి అందరూ అమోదం తెలిపి రీ సర్వే నంబర్ ఇవ్వడం జరుగుతుంది.8 వేల సర్వే, 10 వేల గ్రామ స్థాయిలో పోస్టులు భర్తీ చేసి అందరికీ రెవెన్యూ వ్యవస్త ను బలోపేతం చేసి ప్రజలకి పారదర్శకంగా జిల్లా స్థాయిలో అన్ని సమస్యలు పరిష్కారం జరగాలని ఈ చట్టం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ లింగ మూర్తి, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.



# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో స్నేహితులతో కలిసి ఆనందంగా గడపాలి

-అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం.

-బుధవారం పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం.

-ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్.

**నవభారత్ సిద్దిపేట ఏప్రిల్ 30.**



సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు.1 పోచమల్ల శంకర, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, (SI), గజ్వేల్ 2 ఎస్ఐ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. 2 మహమ్మద్ ఇస్మాయిల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, (SI), గౌరారం 2 ఎస్ఐ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 38 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. 3 నర్రా విజయ్ కుమార్, ఏఎస్ఐ పోలీస్ స్టేషన్ మద్దూర్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి వరంగల్ సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 34 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. పోలీస్ కమిషనర్ బి. అనురాధ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ బుధవారం పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుందని, ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు.ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను అడిషనల్ డీసీపీ అడిగి తెలుసుకున్నారు. " పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, ఏఎస్ఐ పద్మారావు, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణాగా నిలుస్తున్న హుస్నాబాద్ షీటీమ్ బృందం.

-ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి.

-మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది

-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.,-అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

**నవభారత్ సిద్దిపేట ఏప్రిల్ 30.**




త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బక్రీచేప్యాల గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి షీ టీం సభ్యులు వివరించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని,, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అన్నారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు.సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది. సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.అవగాహన కల్పించిన వారిలో సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ ఉన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న తాటి

**నవభారత్ అశ్వారావుపేట ఏప్రిల్ 30**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ దమ్మపేట మండలం వీరన్న కాలనీ నందు పద్దం కోటేశ్వరరావు-లక్ష్మి దంపతుల కుమారుడు వెంకటేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు

# కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

**-అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయండి**
**-ఖేలో ఇండియా కింద శాతవాహన వర్శిటీలో మల్టీపర్పస్ హాల్ మంజూరు చేయండి**
**-కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్**
**-సానుకూలంగా స్పందించిన మన్సూక్ మాండవీయ**
**-ప్రధానమంత్రి ఆమోదం అనంతరం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ**
**-సింథటిక్ ట్రాక్, మల్టీపర్పస్ హాలు ఏర్పాటుపైనా తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడి**



**న్యూఢిల్లీ /కరీంనగర్ నవభారత్ ఏప్రిల్ 30**
కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయకు మరోమారు విజప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అట్లాగే శాతవాహన వర్శిటీలో "ఖేలో ఇండియా" కింద మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజప్తి చేశారు. న్యూఢిల్లీలో కొద్దిసేపటి క్రితం మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ పై మూడు అంశాలకు సంబంధించి చర్చించారు. కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై గతంలోనే కేంద్ర కార్మిక మంత్రిని బండి సంజయ్ కలిసిన విషయం తెలిసిందే. ఈరోజు మరోసారి ఈ అంశంపై చర్చించారు. కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుం డి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ కు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులుసహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంవల్ల తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు.

ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది కార్మికులు వైద్య చికిత్సకు నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం అంబేద్కర్ స్టేడియంకు వేలాది మంది వస్తుంటారని, వారి సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని విజప్తి చేశారు. "ఖేలో ఇండియా" పథకం కింద కరీంనగర్ లోని శాతవాహన వర్శిటీలో రూ.16 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ హాల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొం దించి కేంద్రానికి పంపారని చెప్పారు. దీనిపై స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(%బూ×%) అధికారులు ఇటీవల శాతవాహన వర్శిటీని సందర్శించి మల్టీపర్పస్ హాలు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై నివేదికను రూపొందించి కేంద్రానికి పంపిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. బండి సంజయ్ విజ ప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ కరీంనగర్ లో ఈఎస్ఐ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపామని, ఆమోదం లభించిన వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, శాతవాహన వర్శిటీలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు అంశాలను త్వరితగతిన పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయ ఆదేశించారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**నవభారత్ అశ్వారావుపేట ఏప్రిల్ 30**
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో దాసరి వారి వివాహ వేడుక, నల్లకుంట గ్రామంలో మడివి వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భూగర్భజలాలు పెరిగితేనే రాబోయే తరాలకు మనుగడ ఎమ్మెల్యే జారె



**నవభారత్**
**అశ్వారావుపేట ఏప్రిల్ 30**
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమం ద్వారా అశ్వారా వుపేట మండలంలో పర్యటిస్తున్న గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మద్దికొండ మొద్దులమడ నందిపాడు కోయరంగాపురం నారాయణపురం అనంతారం గ్రామాలకు అనుసంధానంగా ఉన్న చెరువులు పంట కాలవలు చెక్ డ్యామ్ ల నిర్మాణం పునరుద్ధరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసి రైతులకు మేలు కలిగించే లక్ష్యంతో చెరువుల మరమ్మత్తులు పంట కాలవల అభివృద్ధి నూతన చెక్ డ్యామ్ ల నిర్మాణం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఈ రోజు నీటిని ఒడిసి పడితేనే భావితరాలకు ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు భూగర్భ జలాలు అడుగంటకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ ఇరిగేషన్ డిఈఈ ఎల్ కృష్ణ ఏఈఈ కే ఎన్ బి కృష్ణ ఆర్ఐ పద్మావతి స్పెషల్ ఆఫీసర్ స్వప్న మండల నాయకులు జూపల్లి రమేష్ మొగల్పు చెన్నకేశవులు జూపల్లి ప్రమోద్,సుంకవల్లి వీరభద్రరావు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సి స్పెషల్ డిఎస్సి ప్రకటించాలని ఆదివాసి నిరుద్యోగుల ధర్నా





**( చింతూరు,నవభారత్,ఏప్రియల్ 30 )**
ఏజెన్సి స్పెషల్ డిఎస్సి ప్రకటించాలని డిమాండ్ చేస్తు, బుధవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట ఆదివాసి నిరుద్యోగులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. చింతూరు ప్రధాన కూడాలి నుండి నిరుద్యోగులు, ఏజెన్సి ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగాల రిజర్వేషన్ అమలు చేయాలని, ఏజెన్సి ప్రాంతంలో మెగా డీఎస్సీ నుండి ఏజెన్సి టీచర్ పోస్టులకు మినహాయింపు ఇవ్వాలని, ఏజెన్సిలోని ఉద్యోగాలన్ని గిరిజన యువతి, యువకులతోనే భర్తి చేయాలని నినాదాలు చేశారు. ఐటిడిఎ కార్యాలయం ఎదుట కొద్దిసేపు ధర్నా నిర్వహించి,వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు ఐటిడిఎ పిఒ అపూర్వ.భరత్ కు అందజేశారు. వినతి పత్రాన్ని పరిశీలించిన పిఒ సమస్యను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు సీసం.సురేష్, ఆ సంఘం నాయకులు పూనెం.ప్రతీప్ కుమార్, సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు, పులి.సంతోష్ కుమార్, కారం.సుందరామయ్య, నాయకులు పొడిఎం.లక్ష్మణ్, కూర.సత్యనారాయణ, కారం.సుబ్బారావు, పూసం.రాంబాబు, మడకం.పుల్లయ్య తదితర ఆదివాసి నిరుద్యోగ యువతి,యువకులు పాల్గొన్నారు.

## చెరువులు నిండుగా ఉంటేనే పల్లెలు బాగుంటాయి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**నవభారత్ అశ్వారావుపేట ఏప్రిల్ 30**
భద్రాద్రికొత్తగూడెం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇందిరమ్మ చెరువుబాట కార్యక్రమం కింద చెరువుల పునరుద్ధరణకు నూతన శకం ప్రారంభమైంది ఈ క్రమంలో అశ్వారావుపేట మండలంలో పలు గ్రామాల్లో చెరువులు కుంటలు పంట కాలువల మరమ్మత్తులకు శంకుస్థాపనలలో భాగంగా అచ్యుతాపురం నరసింహసాగర్ వద్ద కార్యక్రమాన్ని గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ చెరువుబాట పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీరు త్రాగునీరు భూగర్భజలాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు చెరువులు నిండుగా ఉంటే రైతన్న సంతోషంగా ఉంటాడని ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నిజమైన మేలు చేకూరుతుంది అని తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న నిధులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి వైపు పయనించాలన్నారు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి ఇతర పథకాలతో సమన్వయంగా చెరువుబాట కూడా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు ఇరిగేషన్ డిఈఈ ఎల్ కృష్ణ ఏఈఈ కేఎనబి కృష్ణ ఆర్ఐ పద్మ జూపల్లి రమేష్ ప్రమోద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఎస్ సి ఫలితాల్లో గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




**నర్సంపేట నవభారత్ మే 1**
కనివిని ఎరుగని విధంగా నర్సంపేట డివిజన్లో అత్యధికంగా 585 మార్కులతో జి. మహతి మొదటి స్థానాన్ని , 575 మార్కులతో బి కార్తీక్ రెండవ స్థానాన్ని, వి .ప్రీతం రాజ్ 567మార్కులతో మూడవ స్థానం పొందాడు. 550 మార్కులకు పైగా 20 మంది, 500 నుండి 549 మధ్య 33 మంది విద్యార్థులు మార్కులు సాధించారు .ఇంత మంచి మార్కులతో జిల్లాలో ,స్టేట్లో గీతాంజలి డీజీ స్కూల్ పేరు నిలబెట్టిన విద్యార్థులను, వీరిని ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ అభినందించడం జరిగింది. చదువు అంటేనే గీతాంజలి గీతా ంజలి అంటేనే మార్కులు అనే విధంగా డివిజన్లో విద్యావ్యవస్థలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులను మంచి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఏకైక విద్యాసంస్థ గీతాంజలి డిజి స్కూల్.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

**-భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**






**నర్సంపేట నవభారత్ మే 1**
ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నాయకులు వన్నాల శ్రీరాములు మాజీ మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ , బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , వన్నాల వెంకటరమణ , రత్నం సతీష్ షా , గురుమూర్తి శివకుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరి శంకర్ మల్లాడి తిరుపతి రెడ్డి పాల్గొనడం జరిగింది అనంతరం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టు సోదరులందరినీ గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు నయవంచనకు గురి చేస్తు డబల్ బెడ్ రూంలు కేటాయించి కట్టించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని అర్హులైన జర్నలిస్టు సోదరులందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు కేటాయించినప్పటికీ ప్రభుత్వాలు ఉపయోగించుకోవడంలో విఫలమై పేద మధ్యతరగతి జర్నలిస్టుల సోదర కుటుంబాల జీవితాలతో చలగాటమాడుతూ కాలక్షేపం చేస్తున్నారు అని అన్నారు అంతే కాకా లిజర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ( జే హెచ్ ఎస్) పరిమితి రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ( జే హెచ్ ఎస్) పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలి.వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట నవభారత్ మే 1**
నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన విగ్నేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అజ్మీర మేఘ్యా నాయక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 13వ వార్డు ఇంచార్జ్ శ్రీరామోజు మురళి, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, విగ్నేశ్వర రైతు సంఘం అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి, విఘ్నేశ్వర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రేమిడి శ్రీనివాసరెడ్డి, ఇంచార్జ్ రాజా మల్లారెడ్డి, మేడబోయిన కుమార్, విగ్నేశ్వర రైతు సంఘం సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రవాద దాడి ఖండిస్తూ ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు




**నర్సంపేట నవభారత్ మే 1**
దుగ్గొండి మండలం గిర్నిబావిలో దుగ్గొండి మండల అధ్యక్షులు మెరుగు రాంబాబు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల దిలీప్ హాజరైనారు వారు మాట్లాడుతూ ఉగ్రవాద దాడి దాన్ని ఖండిస్తూ మరణించిన వారి కుటుంబాలకు తగిన సాయం అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండలం ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి మహేందర్ జయపాల్ రెడ్డి మూర్తి మూసాని రమేష్ డాక్టర్ బాబురావు చిలువేరు రాజేశ్వరరావు రామనాథం కొమ్ముల అరిఫ్ నల్ల నరేష్ హనుమకొండ ప్రతాప్ గడ్డల చిన్ని అశోక్ పాల్గొన్నారు.

నవభారత్



# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి ,ప్రజాసంఘాల డిమాండ్







**నవభారత్ /ములుగుజిల్లాప్రతినిధి ఏప్రిల్ 30:** ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేయాలని, కేంద్ర బాలగాలు వెనక్కి రావాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని,దళిత ప్రజా సంఘాలు, కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మావోయిస్టులతో చర్చలు జరపాలని, ఆదివాసీలను రక్షించాలని కోరుతూ, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని శాంతి ర్యాలీ ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర నుండి ర్యాలీ గా బయలు దేరి బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ గారికి పూల మాల వేశారు.అనంతరం ర్యాలీ గా ,కలెక్టరు కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించి తెలంగాణ ప్రభుత్వానికి నివేదించాలని కోరారు.అనంతరం ర్యాలీ గా మినిస్టర్ క్యాంప్ కార్యాలయం నకు వెళ్ళి మంత్రి సీతక్కకు వినతి పత్రం సమర్పించి ,చతిస్గడ్ ఆదివాసి ప్రాంతం లో నక్సలైట్ నిర్మూలన కోసం గాలింపు చర్యలు నిమిత్తం ఆపరేషన్ కగార్ పేరుతో సైనిక చర్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అమలు చేస్తున్నదని,ఈ కారణంగా ఆదివాసీలు అనేక కష్టాలను అనుభవిస్తున్నారు. పోలీసుల భయంతో అనేక గూడాలు లోతట్టు ప్రాంతాలు కు పారిపోయిన్నాయని, అనేక మంది యువకులు ఇతర ప్రాంతాలకు వలస పోయారని,కనీస జీవన సదుపాయాలు లేకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, ప్రజా సంఘాలు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమనాల లక్ష్మయ్య,రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,గోర్ సభ జాతీయ అధ్యక్షుడు జై సింగ్ రాథోడ్,తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, శాంతి చర్చల కమిటీ సభ్యులు సోమ రామ్మూర్తి, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి , ట్రైబల్ డెమోక్రాటిక్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ సింగ్,తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, ఎల్ యచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్య రాథోడ్, ఏం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య, భారత రాజ్యాంగ పరిరక్షణ నాయకులు జన్ను రవి, మేడారం ట్రస్టు బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్, ఏ యస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, ఏ యస్ యు నాయకులు ఇర్ప సునిల్,తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, రాష్ట్ర కార్యదర్శులు చింత కృష్ణ, పునేం బాలకృష్ణ, న్యూ డెమోక్రసీ ములుగు ఇంచార్జి కోడి సోమన్న,ములుగు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, దుగ్గారపు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మే 2 న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా మన్యం బంద్‌ను జయప్రదం చేయండి




**( చింతూరు,నవభారత్,ఏప్రియల్ 30 )**

ఉద్యోగ నియామకాల్లో ఆదివాసీ నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తు, మే 2 న జరప తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ ను జయప్రదం చేయాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటి నాయకులు పిలుపు నిచ్చారు. బుధవారం ఆ సంఘం నాయకులు చింతూరులో ర్యాలి నిర్వహించారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు మాట్లాడారు. శుక్రవారం జరిగే మన్యం బంద్ లో ప్రతి ఆదివాసి యువతి,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని,తమ నిరసన గళం రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించే విధంగా గర్జించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, ఆ సంఘం జిల్లా నాయకులు సీసం.సురేష్, పూనెం.ప్రదీప్ కుమార్, సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు, పల్లపు.వెంకట్, ఆదివాసి న్యాయవాది మడివి.రవితేజ, ఆదివాసి సంఘ నాయకులు సోడే.రాఘవయ్య, మినప.నాగేశ్వరరావు, సోడే.ప్రసాద్, నిరుద్యోగ అభ్యర్థులు అగరం.సుబ్బలక్ష్మి, ధారావత్.లావణ్య, గొర్రె.మేన, శేషయ్య, కారం.సుబ్బారావు, పొడిఎం.లక్ష్మణ్, సోడి.శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'పది' ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ



**నవభారత్ పాల్వంచ ఏప్రిల్ 30** స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ మరోసారి తన నాణ్యత గల విద్యా ప్రమాణాలను నిరూపించుకుంది. బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో పరీక్షకు హాజరు అయిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. సాధారణ విద్యార్థులతో సాధించిన ఈ విజయం పాఠశాల స్థాయిని మరింత ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు. టీచర్ల నిబద్ధత, విద్యార్థుల బాధ్యతాయుత ఆచరణ, సానుకూలమైన స్కూలు వాతావరణం ఈ విజయానికి కారణాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ ఈ విజయం వారి ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని వారి ముందు అనంతమైన ఆకాశం ఉన్నదని వారి ఆశయాలు ఆలోచనలు ఆకాశాన్ని తాకేలా ఉండాలని లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్లను ఆటంకాలను అధిగమించి ముందుకు సాగి విజయాన్ని సాధించాలని అలసత్వం వహించరాదని కోరారు. ఇంతటి స్ఫూర్తిదాయకమైన విజయానికి కారకులైన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి స్వరూప రాణి, జి రమాదేవి, గీత, ఝాన్సీ, స్వాతి మహేశ్వరి, ప్రశాంతి, సత్య ప్రసాద్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి.మంత్రి ఉత్తమ్



**నవభారత్ /ములుగుజిల్లాప్రతినిధి ఏప్రిల్ 30:** యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పలు అంశాల మాట్లాడారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లయిస్ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా బసవేస్వరుడు జయంతి



**నవభారత్ /ములుగుజిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30:**

కుల వ్యవస్థ, వర్ణ బేదాలను, లింగా వివక్షతను, సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేస్వరుడుఅని, వెనుక బడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ జిల్లా అధికారి సిహెచ్ రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆ శాఖ ఆధ్వర్యంలోమహాత్మా బసస్వరుడు జయంతి సందర్భంగా అయన చిత్ర పాఠంకు పూలమాల వేసి ఘననివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాలుజారి కింద పడిన వృద్ధురాలు, తీవ్రగాయాలతో చికిత్స పొందుతూ మృతి

**నవభారత్ దుబ్బాక ఏప్రిల్ 30.**



ఇంట్లో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిన వృద్ధురాలు, తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన దుబ్బాక మండలం ధర్మాజీపేట వార్డులో బుధవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై వి.గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం ధర్మాజీపేట వార్డుకు చెందిన అనంతుల సత్యవ్వ (75) రెండు నెలల క్రితం భర్త మృతి చెందడంతో గ్రామంలోని ఇద్దరు కుమారులతో అక్కడే జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో ఈనెల 25న ఇంట్లో బండలు కడుగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన సత్యవ్వను కుటుంబ సభ్యులు సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున ఆమె మృతి చెందింది. మృతురాలి కుమారుడు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు.

## పదోవ తరగతి పరీక్షా ఫలితాల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**నవభారత్ హాలియా ఏప్రిల్ 30**

నిన్న వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అనుముల మండలం నుండి ప్రభుత్వ పాఠశాల పరంగా 165 మంది పరీక్ష రాయిగా 162 మంది ఉత్తీర్ణత సాధించారు ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఫెయిల్ అయినారు 99 శాతం రిజల్ట్ సాధించడం జరిగింది అని అనుముల మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను బోధించడం వలనే ఈ ఫలితాలు సాధినారు అని అన్నారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులను అభినందించారు.

## పదోవతరగతి పరీక్ష ఫలితాలలో ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం




**నవభారత్ హాలియా ఏప్రిల్ 30**

నిన్న వెలువడిన పదోవ తరగతి పరీక్షా ఫలితాలలో హాలియా పట్టణ స్థానిక ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు అనుముల మండలం మొదటి ర్యాంక్. పి హర్షిత్ 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం లో నిలిచాడు, డి శ్రీ సాన్వీ 556,తిలక్ 554, పి వైష్ణవి 553,తరుణి 551,లాస్య 551,నవ్య శ్రీ 550,మార్కులు సాధించారు,500 ల మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 28 మంది ఉన్నారు.100 శాతం రిజల్ట్ తో 81/81 ఉత్తీర్ణత సాధించారు అని ఆకాంక్ష పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్ తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించటానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లి తండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు పాఠశాల డైరెక్టర్స్.

## పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**నవభారత్ హాలియా ఏప్రిల్ 30**

పదో తరగతి ఫలితాల్లో హాలియాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆకాంక్ష పాఠశాలకు చెందిన పి.హర్షిత్ 574 మార్కులతో టౌన్ మొదటి ర్యాంకు సాధించగా అదే పాఠశాలకు చెందిన డి.శ్రీ శాన్వి 556, ఎం.తిలక్ 555, రమ్యశ్రీ 554, వైష్ణవి 553, తరుణ్ 551, లాస్య 551, నవ్య శ్రీ 550 మార్కులు సాధించగా 500 మార్కులు దాటి 28 మంది విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. అదేవిధంగా కృష్ణవేణి పాఠశాల విద్యార్థి గీతాంజలి 559 మార్కులు సాధించగా 27 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి, లక్ష్య పాఠశాలకు చెందిన ఏ అభిలాష్ 559 సాధించగా 18 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించినట్లు డైరెక్టర్ నాగేంద్ర విజయభాస్కర్ రెడ్డి, టైం పాఠశాలకు చెందిన జాహ్నవి 558 సాధించగా 17 మంది విద్యార్థులు 500 పైగా మార్పులు సాధించినట్లు డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి, అక్షయ హైస్కూల్లో ఎం.కార్తీక్ 549 మార్కులు సాధించగా పాఠశాలకు చెందిన ఏడు మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బిక్షపతిలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్స్, ఉపాధ్యాయులు యాజమాన్యం తల్లిదండ్రులు అభినందించారు.

## వ్యాధి నిరోధక టీకాల అమలును పరిశీలన -డియంహెచ్ఓ.



**నవభారత్ /ములుగుజిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30:**

రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జాకారం- ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో జరుగుతున్న "వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం" అమలు తీరును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలను, షెడ్యూల్ ప్రకారం సకాలంలో పిల్లలకు టీకాలు వేయించాలని, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను , గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు, తల్లులకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునే పిల్లల జాబితాను ముందస్తుగానే తయారుచేసుకుని, టీకాలు ఇచ్చే తేదీని ,సమయాన్ని, కేంద్రాన్ని మొదలగు సమాచారాన్ని తల్లులకు తెలియజేసి, పిల్లలను టీకాలు ఇచ్చే కేంద్రాలకు ఆశా కార్యకర్తలు తీసుకురావాలని తెలిపారు. టీకా అనంతరం, టీకా ఏ వ్యాధి రాకుండా పనిచేస్తుందని, జ్వరం వస్తే తీసుకోవలసిన జాగ్రత్తలను, మళ్లీ టీకాకు ఎప్పుడు రావాలనే విషయాన్ని మాత శిశు సంరక్షణ కార్డును జాగ్రత్తగా ఉంచుకోవాలని మొదలగు విషయాలను తల్లులకు తెలియజేయాలని ఆశా కార్యకర్తలకు వివరించారు. పలు అంశాలపై సిబ్బందితో మాట్లాడారు.అఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుజాత, ఆశా కార్యకర్తలు ఎస్కే నసీమా , రజిత పాల్గొన్నారు.

## ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు. సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్




**నవభారత్ /ములుగుజిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30:**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి సిసిఎల్ఏ కమీషనర్, భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు ఉన్న 4 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ములుగు జిల్లా రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకొని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. పలు అంశాలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ భాస్కర్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
గురువారం 1 మే 2025

# భూదాన్ భూముల కేసులో ఐపీఎస్‌లకు చుక్కెదురు




**నవభారత్, హైదరాబాద్, ఏప్రిల్ 30:**
భూదాన్ భూముల కేసులో ఐపీఎస్ అధికారులకు హైకోర్టులో చుక్కెదురైంది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలంటూ ఐపీఎస్ అధికారులు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈరోజు (బుధవారం)వీరి పిటిషన్‌పై ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పీల్‌కు ఎందుకు వచ్చారని ఐపీఎస్ అధికారులపై మండిపడింది. అలాగే సింగ్ బెంచ్ తీర్పుపై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. మళ్ళీ సింగిల్ బెంచ్‌కు వెళ్లాలని ఐపీఎస్‌లకు డివిజన్ బెంచ్ సూచించింది. ఈకేసుకు సంబంధించి సింగిల్ బెంచ్ తుది నిర్ణయం తీసుకోవాలని డివిజన్ బెంచ్ ఆదేశించింది. ఆపై ఐపీఎస్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ముగించింది. కాగా.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోనిసర్వే నెంబర్ 194లో ఐపీఎస్‌లు భూములు కొన్నారు. సర్వే నెంబర్‌లో 194 లో 16,20,18 గుంటలుగా భూములను ఐపీఎస్ అధికారులు కొనుగోలు చేశారు. అయితే సర్వే నెంబర్ 181, 182,194,195 భూముల నిషేధిత జాబితాలో ఉంచాలని హైకోర్టు సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఐపీఎస్‌లు హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేయాలని.. హైకోర్టులో ఐఏఎస్ ఐపీఎస్‌ల అప్పీళ్లు చేశారు. తాము కొన్న భూములు భూదాన్‌వి కాదని,పట్టా భూమూలేనంటూ ఐఏఎస్, ఐపీఎస్‌ల పిటిషన్‌లు వేశారు.

ఐపీఎస్‌లు రవిగుప్తా, తరుణ్ జోషి, బి.కె రాహుల్ హెగ్డే, జితేందర్ కుమార్ గోయల్ భార్య రేణుగోయల్, ఐఏఎస్ జనార్ధన్ కుమారుడు రాహుల్ బుసిరెడ్డి, ఐపీఎస్‌లు మహేశ్ భగవత్, సౌమ్య మిశ్ర, స్వాతి లక్రా, ఉమేష్ షరాప్ ఆర్య రేఖలతో పాటు వీరన్నగారి గౌతం రెడ్డి అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగగా.. పిటిషనర్లుగా ఉన్న ఐపీఎస్ అధికారుల తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసేందుకు డివిజన్ బెంచ్ నిరాకరించింది. అంతే కాకుండా ఐపీఎస్ అధికారులపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది. తిరిగి సింగ్ బెంచ్‌లో అప్పీళ్లు చేసుకోవాలని ఆదేశిస్తూ విచారణను హైకోర్టు డివిజిన్ బెంచ్ ముగించింది.

# పదో తరగతి 2025 ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్



**నవభారత్, కరీంనగర్ , ఏప్రిల్ 30:**
సంచలనాత్మక ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష ఏదైనా ఫలితం ఏదైనా అగ్రస్థానం అల్ఫోరేనని మరోసారి నిరూపించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వార్షిక ప్రణాళిక ప్రారంభంలోనే పలు సూచనలను ఇవ్వడం జరుగుతుందని ఆ సూచనలను కఠినంగా అమలుపరిచి విద్యార్థుల్లో విజయ రహస్యాన్ని పెంపొందిస్తామని వారు తెలిపారు..

ఈ క్రమంలో ఈరోజు విడుదల చేసిన యస్.యస్.సి ఫలితాలలో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులతో మన విజయం సాధించారని తెలుపుతూ బి. సాత్విక్ 589, ఎ. విష్ణుప్రియ, కె.శివరాణి, 588, కె. ఐశ్వర్య 587, యన్.సాత్విక్, ఎ. అన్విత్ 586.వి. అక్షర, జి. సహస్ర, సిహెచ్ ఆశ్రయ, టి. చరన్కుమార్ వి. అక్షర 585, టి. అక్షర, జి.శ్రీమేదా, వి.శివచరణ్, పి. గణేశ్, యస్.మధుశాలిని, కె. వినయ్ 584, ఎన్.నేహా, టి. నిత్య, జి. అఖిలా రెడ్డి, కె. ప్రణయ్, పి.అఖిల్ రావు 583, జి.సహజ 582, డి. విశ్వతేజ, కె. శోభన, కె.అలియా, యం.హర్షి, జి. ఐశ్వర్య, టి. కిషోర్ 581, యం. శృతకీర్తి, యం.డి. ముఖీత్, అర్. మౌనిమా, కె.సహస్ర రెడ్డి, వి. బృహతి, ఎ.రంజిత్ రెడ్డి. కె. సుకృతి 580 మరియు తదితర విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఘణవిజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు.

1140 విద్యార్థులకు గాను 861 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని 35 మంది విద్యార్థులు 580 మార్కులకు పైగా, 110 మంది విద్యార్థులు 570 మార్కులకు పైగా మరియు 341 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారని చెప్పారు.

రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులను, అల్ఫోర్స్ విద్యా సంస్థలను అగ్రభాగాన నిలిపినందుకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ పుష్పగుచ్చాలతో పాటు స్కోరు కార్డ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది. తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు, పెట్టుబడుల ప్రమోషన్ సెల్ సీఈఓగా జయేష్ రంజన్ బాధ్యతలు



**నవభారత్, హైదరాబాద్, ఏప్రిల్ 30:**
తెలంగాణ పరిశ్రమలు మరియు పెట్టుబడుల ప్రమోషన్ సెల్, ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎస్‌గా జయేష్ రంజన్, ఐఏఎస్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టీకన్సల్ట్ చైర్మన్ సందీప్ మక్తాలా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. దేశంలో అత్యంత గౌరవనీయమైన అధికారులలో ఒకరిగా పేరుపొందిన జయేష్ రంజన్, ఈ కొత్త బాధ్యతలతో రాష్ట్రంలో విస్తృత స్థాయి పెట్టుబడుల వ్యూహాలను అమలు చేయడమే కాకుండా, మిషన్‌ను పర్యవేక్షించనున్నారు. ఇది తెలంగాణ పెట్టుబడుల సౌకర్యాలు, పారదర్శకత, మరియు వేగవంతమైన అమలుకు కీలకమైన?ది. ఈ సందర్భంగా సందీప్ మక్తాలా తన భార్య శ్రీమతి భాగ్య మక్తాలా తో కలిసి, ఐటీ మరియు పరిశ్రమల ప్రిన్సిపల్ సెక్రటరీగా రంజన్ చేసిన సేవలను గుర్తు చేస్తూ, వారి మార్గదర్శకత్వం, దృష్టి, మరియు అందుబాటు వల్ల తెలంగాణ దేశ విదేశాల్లో టెక్నాలజీ, స్టార్టప్‌ల, మరియు ఇన్నోవేషన్ హబ్‌గా ఎదిగిందని పేర్కొన్నారు."జయేష్ సార్ మాకు కేవలం అధికారిగా కాదు, మార్గదర్శిగా ఉన్నారు. ఆయన నేతృత్వం వల్ల తెలంగాణ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందింది. టీకన్సల్ట్ ద్వారా, గ్లోబల్ స్థాయిలో పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించేందుకు మా పూర్తి మద్దతు అందిస్తాం," అని సందీప్ మక్తాలా తెలిపారు.

ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ, "ఇప్పటి దశలో వేగం, కచ్చితత్వం, మరియు వ్యూహాత్మక అంతర్జాతీయ భాగస్వామ్యాలే అభివృద్ధికి దిక్సూచి. ఈ సమయంలో టీకన్సల్ట్ చేస్తున్న ప్రయత్నాలు సమయోచితంగా ఉన్నాయి. తెలంగాణ పెట్టుబడి మౌలిక వేదికను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఇవి కీలకంగా మారతాయి," అని అన్నారు.


## చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడిన ఎంపీ వద్దిరాజు



**నవభారత్, భువనగిరి, ఏప్రిల్ 30:**
భువనగిరిలో బుధవారం చిన్నారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. భువనగిరిలోని విద్యానగర్ లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్ర రోడ్ పక్కన చిన్నారులు క్రికెట్ ఆడుతుండడాన్ని చూసి కొద్దిసేపు వారితో కలిసి ఆడి మరింత ఉత్సాహపర్చారు. సరైన ఆట వస్తువులు లేకుండా ఆడుతుండటాన్ని గమనించి తన వెంట వారిని స్పోర్ట్స్ షాప్ వద్దకు తీసుకెళ్లి బ్యాట్స్,బాల్స్, కిట్ కొని బహుకరించారు.
చదువుతో పాటు ఆటల్లో కూడా బాగా రాణించాలని,జీవితంలో ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు,పుట్టినగడ్డకు మంచి పేరు తీసుకు రావాలని ఎంపీ రవిచంద్ర చిన్నారులకు ఉద్బోధ చేశారు, సంపూర్ణ ఆశీస్సులు అందజేశారు.ఎంపీ వద్దిరాజు కారును స్వయంగా నడుపుతూ చిన్నారులను తిరిగి వారి ఇండ్ల వద్ద దింపారు.ఎంపీ రవిచంద్ర పిల్లలతో కలిసి క్రికెట్ ఆడడాన్ని,ఆయన క్రీడాస్ఫూర్తిని,కిట్ అందించి ప్రోత్సహించడాన్ని, ఔదార్యాన్ని వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వాళ్లు కొనియాడారు.









Printer, Publisher and Owned by THOOM NIKHIL Published from: H. No:1-1-650/7/A, Gandhinager, Musheerabad, Hyderabad-500029
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S,RNI NO: APTEL/2009/28704 Call: 9393725726,navabharathdaily@gmail.com